# కోళ్ల వ్యాన్ ను ఢీ కొన్న లారీ

## డ్రైవర్ మృతి, ఇద్దరుకు గాయాలు-600కోళ్లు మత్యువాత

**విశాలాంధ్ర-పలాస:** మండలం కోసంగి పురం జంక్షన్ వద్ద ఆదివారం ఆగి ఉన్న కోళ్ల వ్యాన్ ను కటక్ నుంచి విశాఖ వైపు ఐరన్ లోడుతో వెళుతున్న లారీ బలంగా ఢీ కొనడంతో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ సుశాంత్ నాయక్ మృతి చెందగా, మ రో ముగ్గురుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కథనం ప్రకారం కోసంగిపురం జంక్షన్ వద్ద కోళ్ల వ్యాన్ ఆగి ఉండగా కటక్ నుంచి విశాఖ వైపు వెళుతున్న లారీ వెనుక నుంచి బలంగా ఢీ కోనడంతో వ్యాన్ బోల్తా పడి పంట పొలాలలోనికి దూసుకుపోయింది. ఈ సంఘటనలో లారీ క్లీనర్ దీపక్ నాయక్, అసవన్న లోకేష్, అసవన్న ధయాకర్‌లు తీవ్రంగా గాయపడ్డారు. అంతే కాకుండా కోళ్ల వ్యాన్ బోల్తాపడి పంట కాలువలోనికి దూసుకోవడంతో కోళ్ల వ్యాన్‌లో ఉన్న సుమారు 600 కోళ్లు మత్యువాత పడ్డాయి. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు, కాశీబుగ్గ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులకు చికిత్స నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ఈ ఘటనపై కాశీబుగ్గ పోలీ సులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

### పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**విశాలాంధ్ర-పలాస:** కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-78 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం గొంట్లం వద్ద గల విష్ణు కన్వెన్షన్ రిసార్ట్ లో కలుసుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. సుమారు 47ఏళ్ల తర్వాత కుటుంబాలతో కలుసుకొని ఆనం దంగా గడిపారు. చిన్ననాటి చిలిపి పనులను జ్ఞాప కాలు చేసు కొని ఆత్మీయంగా పలకరించుకు న్నారు. ఆట పాటలతో సంతోషంగా గడిపి కుటుంబ సమాచారాన్ని పంచుకున్నారు. తోటి స్నేహితులు ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆదుకునేందుకు నిర్ణయించుకున్నారు. వచ్చే ఏడాది చదువుకున్న కాశీబుగ్గ హైస్కూల్‌లో మళ్లీ కలుసుకునేందుకు నిర్ణ యించుకున్నారు. సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో ఎస్వీ కృష్ణ, ఏ శ్రీనివాసరావు, చాపర సుందర్ లాల్, ఆరిపాక జనార్ధన, ఉప్పాడ సుధాకర్, శాసనపురి గణపతి, ఎంపీ శ్రీనివాసరావు, డి.మ హారణ, సుజాత, శాంతి, రమణమ్మ, నిర్మల, రాజ్యం, హైమ, ఆనందమోహన్, ఉమా శంకర్, హరినాథ్, వాసు, తాళాసు ఆనందరావు, అంబిక, ఝాన్సీ, బద్రి కూర్మారావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ కాలువలు మరమ్మత్తులు

**విశాలాంధ్ర-మందస:** మండలం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ సేనాపతి.దివ్య మురళి ఆధ్వర్యంలో కొత్తపల్లి, ముకుందపురం రైతుల సహకారంతో ఆదివారం ఇరు గ్రామాలకు సంబంధించిన ప్రధాన పంట కాలువ పూడికలను ప్రొక్లైన్ సహాయంతో తొలగించారు. వి.వి.ఆర్‌పురం సమీపంలో గల లోగయ నుండి ఎత్తా పొలము పరుపు వరకు సుమారుగా 4కిలో

మీటర్లు పొడవునా ఇరు గ్రామాల ప్రధాన పంట కాలువ, వివిధ రకాల చెట్లు, ముళ్ల పొదలతో పేరుకుపోయి, పంట పొలాలకు అవసరమైన నీరు సరిగా అందకపోవడం వలన రైతులు గత కొన్నేళ్లుగా చాలా ఇబ్బందులు పడుతూ ఉన్నారు. ఈ విషయాన్ని స్థా నిక సర్పంచ్ దృష్టికి రైతులు తీసుకు వెళ్లడంతో, ప్రజా ప్రతినిధులు, రైతులు సహకారంతో పూడికల ను ప్రొక్లైన్ సహాయంతో 4రోజులలో తొలగించినట్లు ఆమె తెలిపారు. కూడికలు తొలగింపు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేనాపతి.ఈశ్వరరావు, తెప్ప.గోపి,అన్నెపు సుధాకర్, మూల గణ పతి,సేనాపతి. ఢిల్లేశ్వర రా వు, శిష్టు. పున్నయ్య, వజ్జ. దాసు,గోపీకృష్ణ మహం తి,బమ్మిడి.కృష్ణారావు, పినకాన జగన్నాయకులు, సు వ్వారి. శ్రీరాములు,యవ్వారి. నారాయణ,బమ్మిడి.విష్ణుమూర్తి,యవ్వారి. సో మనాధం, బాడ.వాసుదేవ రావు, కోమటి.బాబురావు,దువ్వాడ. కృష్ణమూర్తి, కణితి. బలరాం మరియు ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పూర్తి పర్యవేక్షణ లోపం

ఫైల్ ఫొటో

## నాణ్యతలేని ఆహారానికి బాధ్యులు ఎవరు..?

## ఎవరికి వారే యమునా తీరే

**విశాలాంధ్ర-సరుబుజ్జిలి:** మండలంలో అంగన్వాడీ కార్యాలయాలకు పర్యవేక్షణ కరువైంది. మండల పరిశీలకులుగా పని చేస్తున్న అమ్మణమ్మ, జానకి మండలానికి అందుబాటులో ఉండక పోవటం, కార్యాల యానికి ఎప్పోడో గాని రాకపోవటంతో అంగన్వాడీ కార్యకర్తలకు అలుసు అయిపొయింది. కార్యకర్తల పొరపాట్లు గూర్చి నిలదీస్తే, పర్యవేక్షణ అధికారుల పై గుస్సు మనే పరిస్థితి. శనివారం గోనుపాడు అంగన్వాడీ కార్యాలయంలో బాధ్యత రహిత్యాన్ని గూర్చి ప్రశ్నిస్తి మండల పర్యవేక్షణ అధికారులు సమాదానం చెప్ప లేని దుస్థితి. అంతా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ని అడిగి చెప్తాం అంటూ సమాధానాలు. అంగన్వాడీ కార్యాలయాలపై కనీస అవగాహన లేకపోవటం అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనం. అంగన్వాడీ పర్యవేక్షణ అధికారులు, కార్యకర్తలు చేసిన తప్పులకు పసిపిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. గోనుపాడు అంగన్వాడీ కార్యకర్త కూనా లక్ష్మి అలియాస్ మామిడి లక్ష్మి ని ప్రశ్నించగా జ్వరాలు వలన పిల్లలు రావటం లేదని సమాధానం. పౌష్టికాహార లోపం వల్ల జ్వరాలు కాకా ఇంకేమి వస్తాయి...? దీనిపై కనీసం వివరణ తెలుపలేని దయానియా స్థితిలో అంగన్వాడీ మండల పర్యవేక్షకుల పరిస్థితి. దీనిపై చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎలాంటి చర్యలు తీసుకొంటారో వేచి చూద్దాం.

## రాష్ట్ర సీపీఐ మహాసభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-సోంపేట: ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరుగు సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నేతలు కోరారు. కంచిలి మండలం శాసనాం గ్రామంలో ఆదివారం జన్ని సోమేష్ అధ్యక్షతన జరిగిన సీపీఐ సమావేశంలో నేతలు సాలిన నారాయణస్వామి, పుక్కళ్ల అరేలమ్మ, తదితరులు మాట్లాడారు. ఈ ప్రాంతంలో నిరంతరం ప్రజల కోసం పోరాడిన

కమ్యూనిస్ట్ నేత జాజిమొగ్గల తరిణి స్థూపం నిర్మించాలని తీర్మానం చేశారు. దొండపాటి చంద్రశేఖర్, పొందర రామోదర్ వంటి నేతల పోరాట స్ఫూర్తితో దశాబ్దాలుగా సాగు చేస్తున్న గిరిజనుల భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసంతకుమార్, వెంకటస్వామి, పార్వతి, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, మోసాలకే బాబు ప్రాధాన్యం

విశాలాంధ్ర -సోంపేట: కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో అవినీతి, ప్రజలకు మోసం చేయడం తప్ప మరో కార్యక్రమం లేదని వైసీపీ నేతలు ఎద్దేవా చేశారు. సోంపేటలో ఎంపీపీ డాక్టర్ దాసు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జరిగిన బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా

విజయ, మాజీ సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ తడక యశోద జోగారావు తదితరులు మాట్లాడారు. ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చి ఒక్క హామీ కూడా సరిగా అమలు చేయకుండా సంవత్సర కాలం గడిపేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను కాపీ కొట్టి అంతకన్నా మెరుగైన పాలన అందిస్తామని బూటకపు హామీలిచ్చారని దుయ్యబట్టారు. చేసే ప్రతి పనిలోను కేవలం అవినీతి తప్పా ఎక్కడ అభివృద్ధి లేదని దుయ్యబట్టారు. మొక్కుబడిగా ఒక్క గ్యాస్ బండా ఇచ్చి కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. తల్లికివందనం అమలు చేసి ఎంతో మందికి అందకుండా తల్లులకు నామాలు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టి ప్రతిపక్ష వైసీపీ నేతలపై దౌర్జన్యాలకు దాడులకు తెగబడడం, నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడడం తప్పా రాష్ట్ర ప్రగతికి కూటమి ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు.

లక్షల కోట్ల అప్పులు చేసి ఏడాది కాలంలోనే రికార్డు సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూటమి నేతల హవా తప్ప అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇటువంటి దగాకోరు ప్రభుత్వానికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు శిలగాన భాస్కరరావు, జక్కం ఉదయ్‌కుమార్, పిన్నింటి రేఖారావు, బుద్ధాన శ్రీకృష్ణ, రౌతు విశ్వనాథం, బట్టి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవతో 'ప్రజల రుణం' తీర్చుకుంటా

○ ఎమ్మెల్యే గొండు శంకర్

**విశాలాంధ్ర-గార:** ఎన్నడూలేని శ్రీకాకుళం అభివృద్ధిని రానున్న రోజులలో చూస్తారని, నగరాలకు దీటుగా గ్రామాలను కూడా అభివృద్ధి చేస్తామనీ ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదివారం అన్నారు. సుపరిపాలన తొలిఅడుగులో భాగముగా గార మండలం, కొర్ని, కొర్లాం, కొమరువానిపేట గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గ్రామాలలో చేయవలసిన పనులను పరిశీలించారు. అనంతరం గ్రామాలలో ఉండే సమస్యలను, ప్రజా సమస్యలను అడిగి, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, ఎటువంటి సమస్యనైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా నాకు తెలియజేస్తే, సమస్య పరిస్కారమయ్యేవిధంగా చూస్తానన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే, మన ఆరోగ్యాలు బాగుంటాయని, ఇంట్లో వ్యర్ధాలను బయటగాని, కాలువాలలోగాని వెయ్యకుండా, గ్రామ పరిధిలో, పంచాయతీ సిబ్బంది అమర్చిన చెత్తబుట్టలో వెయ్యాలని, అప్పుడే సుందరగ్రామంగా చూడవచ్చన్నారు. కేంద్రంలో బీజేపీ సహకారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు మంచి

ఆలోచనలతో, ఉపముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్, బావితర నేత నారా.లోకేష్ బాబుల చొరవతో కూటమిప్రభుత్వం అభివృద్ధి పదంలో నడుస్తుందని, ప్రజలు నమ్మకంతో మమ్మల్ని గెలిపించారని, ప్రజాసేవతో ఆఋణం తీర్చుకుంటామన్నారు. ఏడాదిపాలనలో ఎంత అభి వృద్ధి చేసామో ప్రజలందరికీ తెలుసని, రానున్న కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు తీస్తూ, సవ్యఆంధ్రదిశగా ముందుకువెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గార మండల అధ్యక్ష బృందం, మండల టీడీపీ నాయకులు, గ్రామ, పంచాయతీ అధికారులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పైడిగాం సాగునీరు విడుదల

**విశాలాంధ్ర-సోంపేట:** సోంపేట మండలంలో సుమారు 5వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ఎంజీపురం పంచాయతీ పరిధిలో మహేంద్రతనయ నదిపై నిర్మించిన పైడిగాం ప్రాజెక్టు ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆదివారం సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా పైడిగాం ప్రాజెక్టు వద్ద ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. శివారు భూములకు సైతం సాగునీరు అందే విధంగా ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

**విక్రంపురంలో సుపరిపాలన**

సుంకిడి పంచాయతీ విక్రంపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై గ్రామంలో కరపత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మద్దు కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మద్దిల నాగేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి సూరాడ చంద్రమోహన్ మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్ తదితరుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే అశోక్ మాట్లాడా రు. రాష్ట్ర ప్రభుత్వం హామీ

ఇచ్చిన విధంగా ప్రతి కార్యక్రమాన్ని అమలు చేసే దిశగా అడుగు వేస్తుందని అన్నారు. రానున్న ఆగస్టులో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మద్దు కోదండ రావు, కె.రా జేశ్వరరావు, వి.దుర్యోధన, ఎం. చిరంజీవి, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. నీరు విడుదల కార్యక్రమంలో ఇరిగేషన్ జేఈ సూర్య ప్రకాష్, డీఈ సత్యప్రకాష్ లు పాల్గొన్నారు.

# నగరంలో పోలీసు జాగిలాలతో విస్తృత సోదాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం నగరంలో పోలీసు జాగిలం తో విస్తృతంగా తనిఖీలు, సోదాలు శ్రీకాకుళం %శ్రీ%వ మరియు 2వ పట్టణ పోలీసులు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కే.వి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం ఉదయం గంజాయి, అక్రమ మద్యం వంటి మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలు అక్రమ నిల్వలు, రవాణా ని అరికట్టే చర్యలు లో భాగంగా జిల్లాలో శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై రామారావు వారి పరిధిలో ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఆవరణంలో పోలీసు జాగిలం తో అనుమానిత ప్రదేశాలు, కాంప్లెక్స్ పరిసరాలలో పార్సిల్ సర్వీస్, దుకాణాలు, అదేవిధంగా శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై ఎం హరికృష్ణ పొట్టి శ్రీరాములు మార్కెట్ లో తనిఖీలు చేపట్టి, అనుమానం ప్రదేశాల్లో విస్తృతంగా సోదాలు చేశారు. ఈ క్రమంలో ప్రతి షాప్, దుకాణాలలో పోలీసు డాగ్‌తో తనిఖీలు చేపట్టి, ప్రయాణికులు లగేజి బ్యాగల్, పార్సిల్ సర్వీస్ లను క్షుణ్ణంగా పరిశీ లించి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, నిషేధిత పేలుడు పదార్థాలు అక్రమ రవాణా, నిల్వలను గుర్తించేందుకు సోదాలు నిర్వహించి పటిష్ఠమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

# మిథున్ రెడ్డి అరెస్టు అన్యాయం

## వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** రాజకీయ కక్ష సాధింపు తోనే వైఎస్సార్సీపీ ఎంపి మిథున్ రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేశారని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. సిట్ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తూ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఎటువంటి ఆధారా లు లేకుండా లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి ప్రమేయం ఉందని తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించా రు. ఈ తరహా అరెస్టులు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని తెలిపారు. వైసిపి నాయకులపై జరుగుతున్న దాడులను పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, న్యాయపరంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసేటప్పుడు ఆధారాలతో సహా రుజువు చేయాలని ఎటువంటి ఆధారాలు లేకుండా కక్ష సాధింపు చర్యలతో అక్రమ అరెస్టు లు చేసి కూటమి ప్రభుత్వం పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. ప్రజ లు నమ్మి అధికారం ఇచ్చింది రాష్ట్రానికి మంచి చేయాలని , ప్రతిదాడులు చేయడానికి కాదని హితవు పలికారు. రాష్ట్రంలో ప్రజలు కూటమి అరాచకాలను గమ నిస్తున్నారని ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరిం చారు . చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలు కుతంత్రాలు తోనే సాగిందని విమర్శించారు. కుట్రలు పన్నడంలో దిట్ట అయిన చంద్ర బాబు సంక్షేమ పథ కాల అమలులో మాత్రం అసమర్థుడు అని ఆరోపిం చారు. ఏఒక్క హామీని కూడా అమ లు చేయ కుండా సుపరిపాలనలో తొలి అడుగు అంటూ గొప్పలు చెప్పుకుం టున్నారని అన్నారు. ఇది సుపరిపాలనలో తొలి అడుగు కాదని కూటమి పాలనకు చివరి అడుగు అవుతుందని తెలిపారు. కుట్రపూరిత ఆలో చనలతో ,రాజకీయ కక్ష సాధింపులతో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న కూటమి నాయకులకు రోజులు దగ్గర పడతాయని తెలిపారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానేసి పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# కార్మిక హక్కుల రక్షణ, సాధన కు సమరశీల పోరాటాలు

## - ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శులు బి.వి.వి. కొండలరావు, పడాల రమణ

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: కార్మిక హక్కుల రక్షణ, సాధనకై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శులు బి.వి.వి. కొండలరావు, పడాల రవణలు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో ఏ.ఐ.టీ.యు.సి. జిల్లా విస్తృత సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలుకు పాల్పడుతున్నాయని, అందులో భాగంగానే కార్మిక చట్టాలు రద్దు చేసి 4లేబర్ కోడ్ లుగా చేయడం, పనిగంటలు 8నుండి 10కు మార్చడం లాంటివి చేస్తున్నారన్నారు. కార్మిక శాఖ అధికారులుకు ఏవిధమైన అధికారం లేకుండా చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు వెంటనే జి.ఓ. లు విడుదల చేయాలని, ఆర్.పి.లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, హమాలీలందరికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల కోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని, ముమ్మందు జరిగే పోరాటాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని కార్మికుల ఐక్యతను పాలకులకు చూపాలన్నారు. పోరాటాలతోనే హక్కుల సాధన జరుగుతుందన్నారు. సమావేశనికి ఏఐటియుసి కౌన్సిల్ సభ్యులు టి. తిరుపతి రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చిక్కాల గోవిందరావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు కె. అప్పలరాజు, లబ్బ రాజు, కె.వేణుగోపాల్, జి. శ్రీను, బి. అప్పలరాజు, పి. చిన్నోడు, ఎస్.లక్ష్మి, కె. భారతి, వి. స్వర్ణ కుమారి, వి.లక్ష్మి, జి. సురేష్, రామకృష్ణ, దుర్గా ప్రసాద్, యస్వంత్, రసూల్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండ్ చెక్ అందజేత

**విశాలాంధ్ర-హిరమండలం, పాతపట్నం:** ఆదివారం పాత పట్నం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సీఎం రిలీ ఫ్ పండ్ చెక్కను అందజేశా రు.పాత పట్నం నియోజకవర్గం ఎల్ యన్ పేట మండలంలో గల యంబరం గ్రామానికి చెందిన వెల మల తేజమణికంఠ కడుపు నొప్పితో బాధపడుతూ ఇటీవల చికిత్స చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు ఆర్థి కంగా ఇబ్బందులు పడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిం దరావు వద్ద విన్నవించుకోగా ముఖ్యమంత్రి సహాయానిదికు దరఖా స్తు చేయించి ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 91204/-రూపాయిలు చెక్‌ను అందించారు. ఎమ్మెల్యే మాట్లా డు చూ ఆవదలో ఉన్న వారికి,సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న ని ధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కు టుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.

## సారవకోట పిఎసిఎస్ చైర్ పర్సన్‌గా తిరుపతిరావు ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం

విశాలాంధ్ర-జలు మూరు: సోమవారం ఉదయం సారవకోట సహకార సంఘ చైర్ పర్సన్‌గా సురవరం తిరుపతిరావు అధికారుల ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారం చేయుటకు .సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహిం చేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ ధర్మాన తేజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేసిన తిరుపతిరావుకు పార్టీ ప్రభుత్వం గుర్తించి చైర్ పర్సన్ గా నియమించడంతో ఆయన వర్గీయులు పార్టీ అభిమానులు ఆనందంతో ఏర్పాటు చేస్తున్నారు.

## కవిటి ఎంఈవో-2గా రామకృష్ణ

**విశాలాంధ్ర-కవిటి:** కవిటి మండలం రెండవ విద్యాశాఖాధి కారిగా బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల. రామకృష్ణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ని ఎంఈవో ధనుంజయ మఝ్జి,కార్యాలయ సిబ్బంది, సీఆర్పీలు, ఉపాధ్యాయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** నేడు(సోమవారం) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో నిర్వహిం చబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొ క్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏ పీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకో వచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే లి1100లి (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీకూర్మ క్షేత్రంలో 'ప్రసాదం' కరువు! పట్టించుకోని ఆలయ సిబ్బంది

విశాలాంధ్ర - నరసన్నపేట: ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీకూ ర్మం క్షేత్రంలో ఆదివారం ప్రసాదం కరువైంది. దక్షిణ కాశీగా పేరుందిన శ్రీకూర్మ క్షేత్రంలో ఆదివారం అందు నా ఏకాదశి తిథి నాడు ప్రసాదం మధ్యాహ్నం 12-20 గంటలకే అయిపోవడం తో భక్తులు తీవ్ర నిరాశ చెందారు. శ్రీకూర్మనాధునికి దర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కాగా, పితృదేవతలకు పిండ ప్రధానం చేసేందుకు పలు జిల్లాల నుండి భక్తులు ఆలయానికి వచ్చారు. ఆలయానికి భక్తులు రద్దీగా ఉన్నప్పుడు అయినా స్వామి వారి ప్రసాదం అందించేందుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి తోపాటు క్షేత్రంలో ఉన్న వేద పండితులు కూడా చర్యలు తీసుకో వాలని, అలా కాకుండా భక్తులు ఎక్కువగా ఆలయానికి వచ్చిన రోజున కూడా ప్రసాదాన్ని తయారు చేయకపోవడం విడ్డూరంగా ఉందని భక్తులు విమర్శించారు.

## బీటలు బారిన సీసీ రోడ్డుతో ప్రజల ఇక్కట్లు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రంలో సారవకోట షెడ్యూల కులాల కాలనీ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు వెళ్లే ప్రధాన సీసీ రోడ్డు పూర్తిగా బీటలు వారింది. దశా బ్దాల క్రితం నిర్మించిన రహదారి రోడ్డుకు మధ్యలో పూర్తిగా బద్దలు అవ్వడంతో అందులో విష సర్పాలు దూరి విద్యార్థుల హై స్కూల్‌కి వెళ్లి వచ్చే సమయాల్లో ఇబ్బం ది పడుతున్నారు.

ప్రభుత్వం దీనిని మరమతులను చేయాలని, లేదా నూతన రహదారి నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రేషన్ కోట కొలతల్లో అవకతవకలు

### పట్టించుకోని అధికారులు- లబ్ధిదారుల ఆందోళన

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుపేదల కోసం అందిస్తున్న నిత్యవసర సరుకులు భాగంగా వివిధ సరుకులు కొలతల్లో పలు అక్రమాలు జరుగుతున్నాయని అనేక ప్రాంతాల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి డిపో వద్ద ఎలక్ట్రానిక్ యంత్రాలు ఏర్పాటు చేసి కొలతలు కొలుస్తున్నందున అందులో తేడా వస్తుందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. రేషన్ ఇచ్చిన ఐదు రోజుల

వరకు లబ్ధిదారులు అధికంగా ఉన్నందున వేరం వేరంగా కొలతలు ఇవ్వడంతో ప్రతి కేజీకి 100 నుండి 150 గ్రాముల వరకు తక్కువ వస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులు కాటాలపై నిఘా వేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. డిపో నుండి వచ్చిన వెంటనే బయట తూనికలు వేస్తే ప్రతి కిలో కు 50 నుండి 100 గ్రాముల వరకు తక్కువ వస్తున్నాయని ఆరోపణలు విపరీతంగా వినిపిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా బాధ్యతగా పరిశీలించి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-టెక్కలి: జూనియర్ ఎన్టీఆర్ బాబు నందమూరి అభయ రామ్ జన్మదిన సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఆదివారం టీమ్ తారక్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో విద్య సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీమ్ తారక్ ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డీ.భాస్కర్ మాట్లాడుతూ పేద విద్యార్థులను గుర్తించి సుమారు 20 మంది విద్యార్థులకు పాఠశాలకు అవసరమైన స్కూల్ బ్యాగ్ లు, పుస్తకాలు, స్టేషనరీ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్, టీమ్ తారక్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనతో అభివృద్ధిని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### మాజీ స్పీకర్ మరియు వైసీపీ పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా అరాచకమైన పరిపాలన కొనసాగుతుందని మాజీ స్పీకర్, శ్రీకా కుళం వైసీపీ పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతా రాం అన్నారు. వివిధ వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పరిపాలన సాగిం చాల్సిన రాష్ట్ర సర్కార్ అభివృద్ధిని, సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు లకు పాల్పడుతూ వబ్బం గడుపుకుం టుందని ఆయ న ధ్వజమెత్తారు. ఆదివారం తన స్వగృహంలో మీడి యాతో మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో అభి వృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగించారన్నా రు. ఐదేళ్ల సుపరిపాలన లో ఎన్నో అద్భుతాలకు నాంది పలి కారన్నారు. 2 లక్షల 50 కోట్లు రూపాయ లను నేరుగా అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజానీ కానికి వివిధ పథకాల కింద డి బి టి రూపంలో నగదు చెల్లింపులు చేశారన్నారు. కరోనా వంటి కష్టకాలం లోనూ ప్రజానీకాన్ని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదు కున్నారన్నారు. 1,64 వేల సచివాలయ ఉద్యోగాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది వాలం టీర్ల నియామకం జరిగాయన్నారు. మెడికల్ అండ్ హెల్త్ తో పాటు పలు శాఖల కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం జరిగాయన్నారు. ఉద్యోగ కల్పన లో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో నాటి జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వివిధ వర్గాల ప్రజా నీకం దగా పడ్డారన్నారు. అభివృద్ధి అనే పదం కను మరుగయ్యే దిశగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు పేరు చెబుతూనే వాటిని అమలు చేస్తామంటూ ప్రగ ల్బాలు పలకడం మానుకోవాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అటకెక్కా యన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడటం ప్రభుత్వంలో మానుకోవాలని హితువు పలికారు. లేని పోని అబూత కల్పనలతో స్కాం కద లని సృష్టించి, విచారణల పేరుతో అరెస్టులు చేసి జైల్లో వేయించడం దుర్మార్గమైన చర్యగా అభివ ర్ణించారు. ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సరకాలం పూర్తయిన కాలానికే రూ. 1,80,000 కోట్లు అప్పు చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తంలో సంక్షేమానికి, అభివృద్ధికి వినియోగించిన లెక్కలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నా రు. కారు చౌకగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ వర్గాలకు ధారా దత్తం చేయటం మానుకోవాలని హితువు పలికారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని విస్మరించి, రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకా రం పరిపాలన కొనసాగితే, ప్రజలు రోడ్లెక్కి పరిస్థితి దగ్గరలోనే ఉన్నాయన్నారు.

# సంక్షోభంలో సాగు

### - ఎరువుల కొరతతో రైతన్న కంట కన్నీరు

### - వైసీపీ యువ నాయకుడు తమ్మినేని

### చిరంజీవి నాగ్ ఆవేదన

విశాలాంధ్ర-ఆమదాలవలస: కూటమి సర్కార్ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని వైసీపీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. ఆది వారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి పరిపాలనలో ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే సాగు కు అవసరమయ్యే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టంగా తీసుకునేది అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యేసరికి, రైతులతో ఈకేవైసీ తీసుకొని వారికి అవసరమయ్యే సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావటం జరిగేవన్నారు. సాగుకు అవసరమయ్యే కనీస ఖర్చులకు రైతు భరోసా పథకంలో భాగంగా నగదును జమ చేయడం జరిగేది అన్నారు. సకాలానికే రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యతతో కూడిన విత్తనాలు,ఎరువులు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయ సాగును రైతులు పండగగా జరుపుకునే వారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో పలు వర్గాలకు చెందిన ప్రజానీకానికి సాయం అందించాల్సిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా దాడులు జరిపించడం, తప్పుడు కేసులు బనాయించి జైల్లో వేయించడం వంటి విషయాల్లో మాత్రమే ముందు ఉందన్నారు. సంక్షేమం అనే పదాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన ఎరువులు ఆర్బికేల్లో కాకుండా, కూటమి ప్రభుత్వంలో పలువురు నాయకులు తమ వ్యక్తిగత ఇళ్లను గోడౌన్లుగా మార్చుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగానికి స్వస్తి పలికి, వాస్తవిక పాలనలోకి వచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులకు అవసరమయ్యే ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి కృషి చేయాలని కోరారు.

## సుపరపాలనతో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర సంతబొమ్మాళి.సంతబొమ్మాళి మండలం రుంకు హనుమంతుపురం పంచాయితీ, రుంకు గ్రామంలో నిర్వహించిన సపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో త్రాగునీటి సమస్య పరిష్కరించడం జరిగిందని స్థానిక టిడిపి సీనియర్ నాయకులు టంకాల రామారావు తెలిపారు. ఇంటింటికి కరపత్రాలు ఇస్తున్న సమయంలో త్రాగునీటి కొళాయిలు పనిచేయక ఇబ్బందులు పడుతున్నామని రూంకు గ్రామస్తులు తెలియజేశారని, ఈ సమస్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు దృష్టికి తీసుకు వెళ్లామని తెలిపారు. మంత్రి ఆదేశాలతో ఆదివారం నీరు సరఫరా జరిగే మెయిల్ వాల్ మరమ్మతులు చేయించడం జరిగిందని, దీంతో నీరు సరఫరా సజావుగా సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక టిడిపి నాయకులు టంకాల ఎర్రన్నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ అప్పిని రామారావు, పిన్నింటి రామ్మూర్తి, ఎన్ని అప్పారావు, పోలాకి ఆదినారాయణ, దాసరి శ్యామలరావు, టంకాల వెంకట రమణ, టంకాల రాజు తదితరులు ఉన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి,నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని జిల్లాలో గల రౌడీ షీటర్లులకు పోలీసు అధికారులు కౌన్సిలిం గ్ నిర్వహించారు. పోలీసు వారు సూచనలు, ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు ఆది వారం జిల్లాలో శ్రీకాకుళం ఒకటవ రెండువ పట్టణ పోలీసు స్టేషన్లు తో పాటు పలు పోలీసు స్టేషను పరిధిలో రౌడీ షీటర్లు లకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ క్రమంలో రౌడీ షీటర్లు, నేర చరిత్ర, చెడు నడతగలవారిని పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి నేరాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎటువంటి కారణాలు లేకుండా ఘర్షణలు సృష్టించిన ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేద్దాం పని చేద్దాం

### మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయంలో సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలుతొ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ఈ ఏడాదిలో ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధి ని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరించాలని సూచించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తామని ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రజలు మనపై పెట్టుకున్న ఆకాంక్షలను మనం కాపాడుకోవాలని సూచించారు. 2014 - 19 మధ్య మంచి పరిపాలన అందించామని, ఆయనా చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పకపోవడం వలన నష్టం జరిగిందని, 2029 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసి విజయాన్ని అందుకుందామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేసాం. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో లక్షకు పైగా వితంతు పింఛన్లు అందిస్తామని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. 100 కోట్లు రూపాయలతో 160 గ్రామాల్లో వాటర్ ట్యాంకులు పెట్టి త్రాగునీరు అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం తొలగించిన 3,500 లక్షల పింఛన్లు కూడా త్వరలోనే అర్హులకు అందిస్తామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వైకాపా నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో తాను మంజూరు చేసిన అభివృద్ధి పనులను వైకాపా ప్రభుత్వం పూర్తిగా ఐదేళ్లు పట్టించుకోలేదని, వాటన్నిటినీ కూడా పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇల్లుకు నిధులు మంజూరు కాలేదని పలువురు నాయకులు ప్రస్తావించగా, వాటిని కూడా మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. త్రాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిశీలించేందుకు 600 కోట్లు రూపాయలతో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా త్రాగునీరు అందిస్తామన్నారు. పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు నుంచి వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజా సమస్యల కోసం అనునిత్యం అందుబాటులో ఉంటూ, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆయన కార్యకర్తలకు, అభిమానులకు భరోసా ఇచ్చారు.

## విస్తుగొల్పుతున్న ఎంఈఓ వ్యవహార శైలి

**విశాలాంధ్ర, ఎల్ఎన్‌పేట :** లక్ష్మీ నర్సుపేట మండలంలో స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు ప్రార్థన చేయిస్తున్న చిత్రం ఈ చిత్రంలో సదరు ఉపాధ్యాయురాలు పక్కన టీషర్ట్,జీన్ ప్యాంటు ధరించి నిల్చున్న వ్యక్తి పాఠశాలలో విద్యార్థులు యూనిఫామ్ కొలతలు తీయడానికి వచ్చిన ఏ దర్జీనో గుడ్లు, చెక్కీలు సరఫరా చేసే వెండరో లేదా ఐడెంటీ కార్డు తీయడానికి వచ్చిన కెమెరా మెనో అనుకోవద్దు ఆయన సాక్షాత్తు లక్ష్మీ నర్సుపేట మండల విద్యాశాఖ అధికారి పాఠశాల విద్యార్థులకు, మండలంలోని ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవాల్సిన ఎంఈఓనే ఇలాంటి టీనేజీ కుర్రాడిని తలపించేలా విచిత్ర వస్త్రధారణతో పాఠశాలలో దర్శనం ఇవ్వడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ముక్కున వేలేసుకుంటున్నారు. నిజానికి ఉపాధ్యాయులకు అధికారులకు నిర్దేశిత డ్రెస్ కోడ్ అంటూ ఏమీ ప్రస్తుతానికి లేకపోయినప్పటికీ విద్యార్థుల ముందు క్రమశిక్షణ తో కూడిన వస్త్రధారణ కలిగి మండలంలోని మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాల్సిన అధికారే ఇలా బాధ్యతారాహిత్యమైన వస్త్రధారణతో పాఠశాలల్లో దర్శనం ఇవ్వడం తమను ఆశ్చర్యానికి గురి చేస్తుందని పలువురు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేవలం వస్త్రధారణలోనే నిబంధన ఉల్లంఘన కాదు ఈయన వైఖరి అన్నింటా ఇలానే ఉంటుం దని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వకుండా కేవలం తను చెప్పిందే అందరూ వినాలని ఎవరూ తనను ప్రశ్నించకూడదని ప్రశ్నించే వారిని ఎలాగోలా తన దారికి తెచ్చుకునేలా తను చెప్పిందే వేదం లా జరగాలని ఏకపక్ష ఆలోచనతో ముందుకు వెళుతుంటారని తోటి విద్యాశాఖాధికారి మాటలను లెక్క చేయరని మండలంలో భోగట్టా. సాక్షాత్తు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు విద్యా శాఖలో ఏ నిర్ణయం తీసుకున్న ఉపాధ్యాయుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని పదేపదే చెబుతున్నప్పటికీ క్రింది స్థాయిలో పనిచేసే ఒక సాధారణ అధికారి ఇలా ఏకపక్ష ధోరణితో ముందుకు వెళ్లడం పట్ల పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు కూడా ఈయన వైఖరితో విసుగుచెంది ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేయాలని ఆలోచనతో ఉన్నట్లు మండలం లో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుకుంటున్నారు.

## నేటికీ అందని తల్లికి వందనం

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుతు న్న పిల్లలకు ఆర్థిక సహాయం కిం ద తల్లికి వందనం పథకం పేరు తో నిధులు ఏర్పాటు చేస్తున్నారని ప్రకటించడం చాలామందికి అం దడం ఆనందదాయకం. ముఖ్యం గా చాలా పంచాయతీ పరిధిలో 20 నుండి 50 వరకు నిధులు మంజూరైన అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వ ఉత్తర్వులు ఎలా ఉన్నా అందని వారు ఇబ్బందికరంగా మారి ఇబ్బందులు పడుతున్నారు. జలుమూరు మండలం చల్లవానిపేట సచివాలయ పరిధిలో 20 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ పథకం మంజూరై ఓల్డ్‌లో ఉంచడం బాధను వ్యక్తపరిచారు. మండలంలో 600 నుండి 800 వరకు నిధులు మంజూరైన ఓల్డ్ లో ఉంచడంతో ఆ తల్లిదండ్రులు వేదన ఇంత అం త కాదు గతంలో ఎన్నడు ఇటువంటి ఇబ్బందులు పడలేదని ఇ ప్పుడు ఇలా ఎందుకు జరిగిందోనని వారు అవేదన వ్యక్తపరు స్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాలకులు అధికారులు పరిశీ లించి ఓల్డ్ లో ఉంచిన పరిస్థితిని మెరుగుపరచాలని ఆర్థికంగా ఆదుకోవాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోంది

- బాబు షూరిటీ మోసం గ్యారెంటీ.
- అభివృద్ధి పేరుతో దోచుకుంటున్న కూటమి నాయకులు.
- కూటమి సూపర్ సిక్స్ మోసాలను ఇంటింటికి వివరించాలి
- వైసిపి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం.
- టెక్కలి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్.

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో రెడ్ బుక్ పరిపాలన నడుస్తుందని టెక్కలి వైసిపి నియోజకవర్గం ఇన్చార్జ్ పేరాడ తిలక్ పేర్కొన్నారు. మండలంలోని స్థానిక శుభం ఫంక్షన్ హాల్ లో ఆదివారం మండల స్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత నేడు ప్రజలకు మోసాలతో పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రతి వైసీపీ కార్యకర్త కూడా బాబు షూరిటీ ం మోసం గ్యారంటీ అని కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు, మాయమాటలు గురించి ఇంటింటికి ప్రతి ఒక్కరికి తెలియపరచాలని అన్నారు. ప్రతి కార్యకర్తకి వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోస పూర్విత వాగ్దానాలతో రాష్ట్రములోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, బాబు మోసాలు గురించి ఇంటింటికి వైసీపీ శ్రేణులు వివరంగా వివరించాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరిగాయని చంద్రబాబు పాలనలో మోసం గ్యారంటీ అని అన్నారు. ఒకపక్క అభివృద్ధి చేస్తామని చెబుతూ... మరోపక్క నిధులను మింగేస్తున్నారని ఇదేనా సూపర్ పాలన అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ కుటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గమనించాలని, ప్రతి ఇంటికి మోసాలు గురించి కరపత్రాల ద్వారా తెలియపరచాలని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించింది ఒక్క వైసీపీ ప్రభుత్వమేనని, అది ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యపడుతుందని కొనియాడారు. టెక్కలి నియోజకవర్గంలో శంకుస్థాపనలు, శిలాఫలకాలే మిగులుతున్నాయి కానీ పనులు మాత్రం శూన్యమని హేళన చేశారు. మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు అభివృద్ధి పేరుతో నిధులు దోచుకుంటున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమానాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. వైసీపీ నాయకులను టార్గెట్ చేస్తూ... వారిపై ఎక్కడి పడితే అక్కడ అబద్ధపు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి అబద్ధపు కేసులు ఎన్ని బనాయించినా వైసీపీ నాయకులు భయపడరని, వారి వెనక వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ అండగా ఉందని ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ధైర్యంతో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు గురించి తెలియపరిస్తే... త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్లా సరోజనమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ**

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తీసుకువెళ్లాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని అగ్నికుల క్షత్రియ సేవ భవనంలో వైసీపీ మండల అధ్యక్షులు కడియాల ప్రకాష్ అధ్యక్షతన బాబు షూరిటీబిమోసం గ్యారెం టీ కవిటి మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెన్నుపోటుకు, మోసానికి కేరాఫ్ అడ్రస్ అని వైసీపీ ప్రజా మండిపడ్డారు. వై. ఎస్. రాజ శేఖర్ రెడ్డి పేరు చెబితే ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ పథకాలు గుర్తుకువస్తాయని, జగన్మోహన్ రెడ్డి పాలనంటే నవరత్నాల గురించి చెప్పుకుంటారని వివరించారు. అదే చంద్రబాబు పేరు చెపితే వెన్నుపోటు తప్ప మరేమీ గుర్తుకురాదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి,ఎంపీపీ కడియాల పద్మ, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, వైయస్సార్సీపి యువ నాయకులు నర్తు శివాజీ, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణమూర్తి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ దేవరాజ్ సాహు,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్ర శేఖర్, పూడి నీలచలం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,దుద్ది ధర్మారావు, జల్లు యుగంధర్, పులకల శ్రీరాములు, పూడి వరప్రసాద్, దూగాన భద్రాచలం, ఎన్ని అశోక్, పిరియా కృష్ణా రావు, బడ్డాయి మురళి, దుద్ది సతీష్, పిరియా ఆనందరావు, నారాయణమూర్తి, పిరియా వైకుంఠ రావు, శంకర్ ప్రధాన్, నర్తు సోమేష్, బోస్, హనుమంతు, దూదయ్య, ఉప్పాడ నీల, మురిపాల లచ్చయ్య, గండువల్లి రమేష్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మాసయ్యపేటలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం

విశాలాంధ్ర-ఆమదాలవలస: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడు తుందని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం అక్కివల సర్పంచ్ మాసయ్యపేటలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభి వృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందుతున్న సేవలపై అభి ప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలు కావడంతో వాటిని సరి చేస్తూ ప్రజలకు సంక్షేమ పథ కాలను అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం, దీపం -2, పింఛన్ పెంపుదల పథకాలను ప్రజలకు అందించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలన అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్ర శేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, నారాయణపురం ప్రాజెక్టు సాగునీటి సంఘ అధ్యక్షులు సానుపుల దిల్లేశ్వరరావు, బుడుమూరు సీతారాం, తాండ్ర హరి, బెండి రామ మోహన్ రావు మాసయ్య పేట అక్కివలస టిడిపి నాయకులు అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గాన్ని నియమించిన .జిల్లా అధ్యక్షులు సిరిపురం

. విశాలాంధ్ర. కొత్తూరు.. 21 మందితో బీజేపీ జిల్లా కార్యవర్గాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు నియమిం చారు. ఆదివారం రాత్రి ఆ జాబితాను మీడియా కు విడుదల చేసారు 8 మంది ఉపాధ్యక్షులు. ఇద్దరు జనరల్ .సెక్రటరీ లు మరో 8 మంది జిల్లా కార్యాధర్సులు . ఒక జిల్లా ట్రెజరెర్.ఒక ఐటి .ఒక సోషల్ మీడియా కన్వీనర్ లను నియమించారు

## దివ్యాంగ విద్యార్థీనీలు కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు

లక్ష్మీ నర్సు పేట గ్రామంలో ఆయుష్మాన్ మహా పాత్రో అనే దివ్యాంగ విద్యార్థి కి భవిత ఉపాధ్యాయులు డి.శ్రావణి సంధ్య ఇంటి దగ్గర కి వెళ్లి బోధన మరియు ఫిజియోథెరపీ చేసారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుటీ సక్షం జిల్లా కన్వీనర్‌టీ జిల్లా దివ్యాంగ అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు(ప్రభుత్వ ) లయన్.డా.ఎం.కె.మిశ్రోటీహెచ్.ఎం.బి.రమాదేవి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.మిశ్రో మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థి -విద్యార్థీనీలు అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు

## వికలాంగులకు అండగా ఉండేది ఒక్క కూటమి ప్రభుత్వమే - మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి: దివ్యాంగుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆదివారం టెక్కలి ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్ల వంటి ఉపకరణాల కోసం సుమారు రూ.3.50 కోట్ల నిధులను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కింద కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంజూరు చేయడం హర్షణీయమని ఆయన అభినందించారు.

టెక్కలి డివిజన్‌లోని ఆల్ ఇన్ కో సంస్థ తయారు చేసిన రూ.73 లక్షల విలువైన 352 ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ.500 నుంచి రూ.6000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కిడ్నీ, లివర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడిన వారికి రూ.15,000 పింఛన్ అందజేస్తున్నామని గుర్తు చేశారు. జిల్లాలో దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మోటార్ వాహనాలను అందించిన ఘనత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నకిలీ వికలాంగ ధ్రువపత్రాలు సృష్టించి పింఛన్లు పొందడం వల్ల నిజంగా అంగవైకల్యం కలిగిన వారికి అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరన్ ద్వారా పంపిణీ చేసిన వికలాంగ ధ్రువపత్రాలను సమీక్షించి, అర్హులైన వారి జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, ఇన్‌చార్జ్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సహాయ సంచాలకులు ఎల్.వి.ఎస్.శ్రీధర్ రాజా, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్.రామ కృష్ణ, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.